ప్రొటెం స్పీకర్‌గా ముంతాజ్ అహ్మద్‌ఖాన్ ప్రమాణం..

నేడు అమరవీరుల స్థూపానికి సీఎం కేసీఆర్ నివాళి

ప్రొటెం స్పీకర్‌కు స్వీట్ తినిపిస్తున్న కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్ /నవ తెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్ర శాసనసభ ప్రొటెం స్పీకర్‌గా ముంతాజ్ అహ్మద్ ఖాన్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్ దర్బార్ హాల్‌లో సాయంత్రం 5 గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ ఆయనతో ప్రమాణం చేయించారు. జాతీయ గీతాలాపన అనంతరం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రొటెం స్పీకర్ నియామకానికి సంబంధించిన నోటిఫికేషన్‌ను అసెంబ్లీ సచివాలయ కార్యదర్శి చదివి వినిపించారు. ప్రమాణం స్వీకారం చేసిన అనంతరం అహ్మద్ ఖాన్ 'ప్రమాణ పత్రం'పై సంతకం చేశారు. ఈ సందర్భంగా గవర్నర్‌తోపాటు ముఖ్యమంత్రి కేసీఆర్.. అహ్మద్‌ఖాన్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమానికి శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్, హోం మంత్రి మహమూద్ అలీ, మాజీ స్పీకర్ మధుసూధనాచారి, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీతో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రొటెం స్పీకర్ ముంతాజ్ అహ్మద్‌ఖాన్ అధ్యక్షతన గురువారం శాసన సభా సమావేశాలు ప్రారంభం కానున్నాయి. అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయడానికి ముందు సీఎం కేసీఆర్.. గురువారం ఉదయం 11 గంటలకు గన్‌పార్కులో అమర వీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా ముఖ్యమంత్రితో కలిసి నివాళులర్పిస్తారు. అనంతరం 11.05 గంటల నుంచి అసెంబ్లీలో జరిగే కార్యక్రమాల్లో సీఎం పాల్గొంటారు.

అసెంబ్లీకి పటిష్టభద్రత

రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు గురువారం నుంచి ప్రారంభమవుతుండటంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. అసెంబ్లీ ఆవరణలో ఇనుపబారికేడ్ల వద్ద అడుగడుగునా సాయుధ పోలీసులను నియమించారు. అసెంబ్లీలోకి పాసులున్నవారిని మాత్రమే అనుమతించేలా సెక్యూరిటీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే ప్రతి వాహనాన్ని మెటల్ డిటెక్టర్‌లతో సోదాలు నిర్వహించాకే అనుమతించేలా చర్యలు తీసుకున్నారు. అసెంబ్లీలోకి ప్రవేశించే రెండు ప్రధాన గేట్ల వద్ద అదనపు ఎస్పీ స్థాయి అధికారులను ఇన్‌చార్జిగా నియమించారు. అలాగే అసెంబ్లీ లాబీ, గ్యాలరీ ద్వారాల వద్ద కూడా మెటల్ డిటెక్టర్లను ఏర్పాటు చేశారు. నగర పోలీసుశాఖ తో పాటు సిటీసెక్యూరిటీ, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ విభాగాలు, స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్స్ విభాగాలకు చెందిన దాదాపు రెండు వేల మంది వరకు అధికారులు, సిబ్బందిని భద్రతా విధులకు నియమించారు. అసెంబ్లీకి కిలో మీటరు దూరం వరకు నిషేధాజ్ఞలను విధించారు. అసెంబ్లీకి సమీపంలో ధర్నాలు, పికెటింగ్‌లు, ర్యాలీలు, ఆందోళనలు నిర్వహించడం కర్రలు మొదలుకుని ఎలాంటి పేలుడు పదార్థాలను తీసుకెళ్లకుండా నిషేధం విధించినట్టు నగర సీపీ అంజన్‌కుమార్ తెలిపారు. అసెంబ్లీ వైపునకు వెళ్లే మార్గాలు, చౌరస్తాల వద్ద ముందుజాగ్రత్త చర్యగా సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు చెందిన సాయుధ పోలీసులతో పికెట్లను ఏర్పాటు చేయడమే గాక అశ్విక దళాన్ని రంగంలోకి దింపారు. కాగా నగర అదనపు పోలీసు కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్ స్వీయ పర్యవేక్షణలో అసెంబ్లీ వద్ద ఏర్పాటు చేసిన సెక్యూరిటీకి సంబంధించి డ్రెస్ రిహార్సల్స్‌ను నిర్వహించారు. ఇందులో సెంట్రల్ జోన్ డీసీపీ విశ్వప్రసాద్ తో పాటు ట్రాఫిక్, సిటీ సెక్యూరిటీ విభాగానికి చెందిన అధికారులు పాల్గొన్నారు. కాగా అసెంబ్లీ సమావేశాలు సాగే ఈ నాలుగు రోజుల పాటు ప్రతి రోజు ఉదయం యాంటీ బాంబ్ స్కెచింగ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో శాసనసభ ప్రాంగణంలో అణువణువునా సోదాలను నిర్వహించేలా ఆదేశాలు జారీ చేశారు. కాగా అసెంబ్లీ సమావేశాలకు ఏర్పాటు చేసిన బందోబస్తు గురించి శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్ బుధవారం పోలీసు ఉన్నతాధికారులతో సమావేశమై సమీక్షించారు. సెక్యూరిటీ పరంగా తాము తీసుకున్న చర్యల గురించి నగర పోలీసు కమిషనర్ అంజనీకుమార్ చైర్మన్‌కు వివరించారు. ఈ సమావేశంలో ప్రోటోకాల్ అధికారులతో పాటు ఇంటెలిజెన్స్, ఎస్‌బీ, అగ్నిమాపక శాఖ, ఎస్‌పీఎఫ్‌కు చెందిన అధికారులు కూడా పాల్గొన్నారు. నగర సీపీ అంజనీకుమార్ నవ తెలంగాణతో మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలకు సెక్యూరిటీ పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాలా జాగ్రత్తలను తీసుకున్నామని, తగినంత బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. అసెంబ్లీ ప్రాంగణాన్ని పూర్తిగా సీసీ కెమెరాలతో పర్యవేక్షిస్తున్నామని ఆయన వివరించారు.

నేడు శాసనసభాపక్షం భేటీ

- సీఎల్పీ నేత ఎన్నిక
- ఏఐసీసీ నేత కేసీఆర్ వేణుగోపాల్ హాజరు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కొత్త అసెంబ్లీ కొలువుదీరనున్న నేపథ్యంలో కాంగ్రెస్ శాసనసభాపక్షం (సీఎల్పీ) భేటీ కానుంది. గురువారం ఉదయం 9గంటలకు సీఎల్పీ కార్యాలయంలో సమావేశం కానుంది. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి రామచంద్రకుంతియా, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ హాజరుకానున్నారు. వారి సమక్షంలోనే సీఎల్పీ నేత ఎన్నిక జరగనుంది. ఇదిలావుండగా బుధవారం రాత్రి గొల్కొండ హోటల్‌లో కాంగ్రెస్ కోర్ కమిటీ సమావేశమైంది. ఇందులో సీఎల్పీ నేతపై చర్చించినట్టు తెలిసింది. జాతీయ నేతల సమక్షంలో ఎమ్మెల్యేలు సీఎల్పీ నేతను ఎన్నుకుంటారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 19 ఎమ్మెల్యేలను గెలుచుకుంది. వారిలో సీఎల్పీ పదవి కోసం పోటీ తీవ్రంగా ఉన్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. సీఎల్పీ పదవి ఆశిస్తున్న వారిలో టీపీసీసీ అధ్యక్షులు ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మల్లు భట్టి విక్రమార్క, సబితా ఇంద్రారెడ్డి, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఉన్నారు.

నేడు ప్రమాణ స్వీకారం చేయను : రాజాసింగ్

హైదరాబాద్: ప్రొటెం స్పీకర్ ముంతాజ్ అహ్మద్ ఖాన్ సమక్షంలో తాను ప్రమాణ స్వీకారం చేయబోనని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోమారు నొక్కిచెప్పారు. హైదరాబాద్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఎంఐఎం, బీజేపీ సిద్ధాంతాలు వేర్వేరు అని, ప్రొటెం స్పీకర్‌గా ఎంఐఎం ఎమ్మెల్యే ఉన్నాడు.

TCI FINANCE LTD. money matters
రిజిస్టర్డు ఆఫీస్: ప్లాట్ నం. 20, సర్వే నం. 12, 4వ అంతస్తు, కొత్తగూడ, కొండాపూర్, హైదరాబాద్-500 084, తెలంగాణ.
Ph.: 040-7120 4284 | Fax: 040-2311 2318
www.tcifl.in | CIN: L65910TG1973PLC031293

ప్రకటన

SEBI (LORD) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 29 & 47 యొక్క నియమాలను అనుసరించి ఈ ప్రకటన ఇవ్వడమేమనగా 31 డిసెంబర్, 2018తో ముగిసిన త్రైమాసిక కాలానికి కంపెనీ యొక్క ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకు మరియు ఆమోదించుటకు కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం 31 జనవరి, 2019న నిర్వహించబడును.
ఈ ప్రకటన యొక్క కాపీ కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.tcifl.in పై మరియు స్టాక్ ఎక్స్‌ఛేంజ్ యొక్క వెబ్‌సైట్లు www.bseindia.com & www.nseindia.com పై కూడా పోస్ట్ చేయబడినది.

For TCI FINANCE LIMITED
ప్రదేశం: హైదరాబాద్ సం/- రమేష్ శివరాముని
తేది: 14.01.2019 మేనేజర్ & సిఎఫ్‌ఓ

నేటి నుంచి శాసనసభా సమావేశాలు

తొలి రోజు ఎమ్మెల్యేల ప్రమాణం

- 18న స్పీకర్ ఎన్నిక
- 19న గవర్నర్ ప్రసంగం
- 20 వరకు సభ కొనసాగింపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. తెలంగాణ ఏర్పడిన తర్వాత రెండవ శాసనసభ మొదటి సెషన్ ఉదయం 11.15 ప్రారంభమవుతుంది. కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులతో ప్రొటెం స్పీకర్ ముంతాజ్‌ఖాన్ ప్రమాణస్వీకారం చేయించనున్నారు. దీని తర్వాత స్పీకర్ ఎన్నికకు సంబంధించిన షెడ్యూల్ విడుదలకానుంది. అనంతరం నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుంది. అనంతరం స్పీకర్‌ను ఎన్నుకుంటారు. అనంతరం స్పీకర్ ఎన్నికపై ప్రకటన వెలువడుతుంది. కొత్తగా ఎన్నికైన స్పీకర్‌ను అన్ని పార్టీల నేతలు కలిసి స్పీకర్ స్థానంలో కూర్చోబడతారు. ఆ తర్వాత స్పీకర్‌కు అసెంబ్లీలో సభానాయకుడు, ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుతోపాటు ప్రధాన ప్రతిపక్ష నేత, ఇతర పక్షాల నేతలు, శాసనసభ్యులు శుభాకాంక్షలు తెలియజేస్తారు. అనంతరం కొత్త స్పీకర్ అధ్యక్షతన సభా కార్యక్రమాలు జరుగుతాయి. ఆ తర్వాత బీఏసీ సమావేశం నిర్వహించి.. గవర్నర్ ప్రసంగంపై నిర్ణయం తీసుకుంటారు. 19న ఉభయ సభలనుద్దేశించి ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ ప్రసంగిస్తారు. 20న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదిస్తారు.

సమావేశాలకు అసెంబ్లీ ముస్తాబు

కొత్తగా కొలువుదీరనున్న శాసనసభా సమావేశాలకు అసెంబ్లీ ముస్తాబైంది. అసెంబ్లీ భవనానికి మొత్తం రంగులు వేసి ముస్తాబు చేశారు. భవనం చుట్టు రంగు రంగుల కలర్ లైటింగ్ ఏర్పాటు చేశారు. దీంతో పాత భవనానికి కొత్త కళ వచ్చింది. అక్కడక్కడ మరమ్మతులు చేయించి టైయిల్స్ వేశారు. ముఖ్యంగా అసెంబ్లీ లాబీల్లోనూ, మంత్రుల చాంబర్లోనూ పాలిసేలింగ్ చేయించారు. కొత్త పర్నీచర్ వేయించారు. వాటర్ కూలర్, ఏసీలు, ఫ్యాన్లు అన్ని చోట్ల ఏర్పాటు చేశారు. అసెంబ్లీ భవనానికి గార్డెనింగ్ చేయడంతో మరింత శోభాయనంగా తయారైంది. ల్యాండ్ స్కేపింగ్ చేయడంతోపాటు రకరకాల పూల మొక్కలను నాటారు. అసెంబ్లీలోని లాబీల్లో పూల కుండీలతో అలకరించారు. అందులో వెరైటీ పూలు ఉండటంతో ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తున్నది. ముఖ్యమంత్రి, స్పీకర్ వెళ్లే ద్వారం వద్ద గార్డెనింగ్ చూపరులను విశేషంగా ఆకర్షిస్తున్నది. ముఖ్యంగా మీడియాపాయింట్ వద్ద సకల సౌకర్యాలు కల్పించారు. గతంలో కూర్చీలు ఉండేవి కావు...పాత్రికేయులు కూర్చోవడానికి వీలుగా పక్కా ఏర్పాట్లు చేశారు.

మీడియాపై ఆంక్షలు

కొత్తగా కొలువుదీరనున్న శాసనసభ సమావేశాల కవరేజీకి మీడియాపై కొత్తగా మరిన్నీ ఆంక్షలు పెట్టింది. అందుకు 14 నిబంధనలు పాటించాలని అసెంబ్లీ కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు. అసెంబ్లీ అంతర్భాగంతోపాటు ఆవరణాన్ని సీసీ కెమెరాలతో పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేశారు. మీడియా కవరేజీని మూడు భాగాలు విభజించింది. లాబీ, గ్యాలరీ, మీడియాపాయింట్ వద్ద కవరేజీకి అనుమతిచ్చింది. ఇవన్నీ గతంలో ఉన్నా...ఈసారి పక్కాగా అమలు చేస్తున్నది. ఏ ప్రాంతంలో కవరేజీ కోసం పాసులకు అనుమతి ఇచ్చారో, అక్కడే పరిమితం కావాలని సూచించింది. లాబీల్లో ఉన్న వారికి మాత్రమే అంతంటా తిరిగేందుకు అవకాశం ఉన్నది. మీడియాపై తాము ఆంక్షలు విధించలేదని, గతంలో ఉన్న వాటినే అమలు చేస్తున్నట్టు అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు తెలిపారు.

రేపు అమరజ్యోతి ర్యాలీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీపతి సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో రసూల్‌పుర నుంచి ఎన్టీఆర్ ఘాట్ వరకు అమరజ్యోతి ర్యాలీ నిర్వహించనున్నట్టు టీటీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.బుచ్చిలింగం తెలిపారు. ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఎన్టీఆర్ 23వ వర్ధంతి సందర్భంగా జరుగనున్న ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రమణ, ఎమ్మెల్యే, సినీహీరో నందమూరి బాలకృష్ణలను ఆహ్వానించామని తెలిపారు. ఈ ర్యాలీలో ఎన్టీఆర్, బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు, టీడీపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

18న ఇరు రాష్ట్రాల్లో లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్

ఎన్టీఆర్ 23వ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో 140 నియోజకవర్గ కేంద్రాల్లో లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్‌ను 18న నిర్వహించనున్నట్టు ఎన్టీఆర్ ట్రస్ట్ ట్రస్టీ నారాభువనేశ్వరి, ముఖ్య కార్యనిర్వహణాధికారి టి.విష్ణువర్ధన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డ్రైవ్‌లో ఎన్టీఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్‌తోపాటు రెడ్‌క్రాస్, రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్, గవర్నమెంట్ మరియు ఇతర బ్లడ్ బ్యాంకులు పాల్గొంటాయని పేర్కొన్నారు.

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ (NIPER) HYDERABAD
బాలానగర్, హైదరాబాద్-500 037, టి.ఎస్, ఇండియా
ఫార్మాస్యూటికల్స్ శాఖ, రసాయనాలు & ఎరువుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం

ఎన్‌బిఐఆర్ హైదరాబాద్ పట్ల సెక్యూరిటీ పర్పసల్ యొక్క సరఫరా కొరకు సంబంధిత, అనుభవదారి మరియు రిజిస్టర్డు కాంట్రాక్టర్లు/సెక్యూరిటీ ఏజెన్సీల నుండి టెండర్లను ఆహ్వానిస్తున్నారు. నిట్ నం.NIPERH/3/08/2019, అంచనా ధర: రూ.78,00,000/-; ధరావత్తు: రూ.156000/-. టెండరు పత్రం ధర: రూ.2000/-, కాంట్రాక్టు వ్యవధి: 1 సం॥; టెండరు పత్రం అమ్మకం: 17.01.2019 నుండి 07.02.2019; టెండరు దాఖలు చేయు చివరి తేది & సమయం:07.02.2019న మ.02.30 గం.లకు. పూర్తి వివరాలకు మా వెబ్‌సైట్: www.niperhyd.ac.in; www.niperhyd.edu.in ను దర్శించండి.
సం/- రైటర్

hmda Growing Wisdom
హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ
బ్లాక్ "ఎ", హెచ్‌ఎండీఏ కాంప్లెక్స్, ఖార్కానా, హైదరాబాద్ - 500 007.

హెచ్‌ఎండీఏ చట్టం 2008 యొక్క విభాగము 15 (3) క్రింద బహిరంగ ప్రకటన

(ప్రభుత్వ మెమో నం.213/ప్లానింగ్.1(1)/2018-2 తేదీ: 18.12.2018)
హెచ్‌ఎండీఏ చట్టం 2008 యొక్క సెక్షన్ 15 యొక్క సబ్-సెక్షన్ (1) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, జి.ఓ.ఎం.ఎస్.నం.368, ఎం&ఆ యండి, తేదీ: 21.08.2010 ఆధారంగా జెహెచ్‌ఎంసి సర్కిల్-10 (పాత సర్కిల్-4) యొక్క గతంలోని ఎం.సి.హెచ్ ఏరియా (హెచ్‌ఎండీఏ కోర్ ఏరియా) యొక్క రిజిస్ట్రేషన్ మార్టర్ షీట్‌లో భూమి ఉపయోగించుటకు దిగువ ట్రాక్ట్ వేరియేషన్ చేయ ప్రతిపాదిస్తున్నారు. 994.84చ.మీ.లు (1190.00చ.గ.లు) విస్తీర్ణంతో హైదరాబాద్ జిల్లా, షేక్‌పేట్ (గ్రా& మం) యొక్క సర్వే నం.(పాత)403/1 & కొత్త సర్వే నం.120, ప్లాట్ నం.96గల ఆవరణలోని సైట్లు, ఏర్పాటై, ప్రస్తుతం నివాసయోగ్య ఉపయోగ జోన్‌గా కేటాయించిన ఇప్పుడు కమర్షియల్ ఉపయోగ జోన్‌గా రూపొందించుటకు ప్రతిపాదిస్తున్నారు.
పై వివరాలు వెబ్‌సైట్ http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in//లో అందుబాటులో ఉంటాయి. సదరు ప్రతిపాదనలు ఎవరైనా వ్యక్తి లేదా సంస్థ నుండి ఆక్షేపణలు/సలహాలు వ్రాతపూర్వకంగా ఎం.సి, హెచ్‌ఎండీఏ లేదా ప్రిన్సిపల్ సెక్రటరీ, ఎం&ఆ యండి దిపో, తెలంగాణ సెక్రటేరియట్, హైదరాబాద్ వారికి ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి పదిహేను (15) రోజులోగా రాలాలనిచేయబడును.
సం/- మెట్రోపాలిటన్ కమిషనర్ తరపున, హెచ్‌ఎండీఏ

ఫారం నం. ఐఎన్‌సి-26.
(కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30 అనుసరించి)
కేంద్ర ప్రభుత్వం-సదరన్ రీజియన్ సమక్షంలో
కంపెనీల చట్టం, 2013, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13(4) మరియు కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30(6)(ఎ) విషయంలో
మరియు
ఫార్మ్‌సార్ రాక్ ఎక్స్‌పోర్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నం.10, చంద్రగిరి కాలనీ, ఫేజ్ 2, తిరుమలగిరి, సికింద్రాబాద్, తెలంగాణ 500015 వద్ద దాని రిజిస్టర్డు ఆఫీసు కలిగియున్న విషయంలో, పిటీషనర్
ఇందుమూలంగా సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీ దాని రిజిస్టర్డు ఆఫీసును "తెలంగాణ రాష్ట్రం" నుండి "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం"కు మార్చు ఉద్దేశ్యంతో ఫిబ్రవరి 17, 2019న ఏదైనే అసాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించబడుటలో చేయు ప్రత్యేక తీర్మాణం యొక్క నియమాలలో కంపెనీ యొక్క మెమోరండం ఆఫ్ అసోసియేషన్‌లో మార్పు ఆమోదం కోరుతూ కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13 క్రింద కేంద్ర ప్రభుత్వంనకు కంపెనీ దరఖాస్తుచేయు ప్రతిపాదిస్తుంది.
కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు యొక్క ప్రతిపాదిత మార్పు ద్వారా సంబంధించి ఎవరైనే ఆసక్తిగల ఎవరైనా వ్యక్తి, దిగువ పేర్కొన్న చిరునామా వద్ద దరఖాస్తుదారైన కంపెనీకి దాని రిజిస్టర్డు ఆఫీసు వద్ద ఒక కాపీతో ఈ ప్రకటన ప్రచురణ తేదికి పద్నాలుగు రోజుల్లోగా చిరునామా: 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బంజారాగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500 068 వద్ద రీజినల్ డైరెక్టర్‌కు అతని/ఆమె ఆసక్తి స్వభావం మరియు ఆక్షేపణలకుగల కారణాలు చూపుతూ అఫిడెవిట్ ద్వారా మద్దతుగా అతని/ఆమె అభ్యంతరాల యొక్క రిజిస్టర్డు పోస్టు ద్వారా డెలివరీచేయులో కారకులు కావచ్చును లేదా పంపచెచ్చును లేదా ఇన్వెస్టర్ కాంప్లెంట్ ఫారం నింపి ఎంసిఎ-21 పోర్టల్ (www.mca.gov.in) పైగాని డెలివరీచేయవచ్చును.
దరఖాస్తుదారు తరపున: ఫార్మ్‌సార్ రాక్ ఎక్స్‌పోర్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నం.10, చంద్రగిరి కాలనీ, ఫేజ్-2, తిరుమలగిరి, సికింద్రాబాద్, టిఎస్-500015, ఇండియా.
సం/-
ఎ. అభినయ్ రెడ్డి
డైరెక్టర్
తేది: 17.01.2019
ప్రదేశం: హైదరాబాద్

స్పీకర్ అభ్యర్థి ఎన్నిక కోసం
పలువురితో సీఎం సంప్రదింపులు

అసెంబ్లీ స్పీకర్ పదవిని ఏకగ్రీవం చేసేందుకు సహకరించాలని ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రతిపక్షపార్టీలకు విజ్ఞప్తి చేశారు. పీసీసీ అధ్యక్షులు ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ, బీజేపీ అధ్యక్షులు లక్ష్మణ్‌తో బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి ఫోన్లో మాట్లాడారు. స్పీకర్‌ను ఎన్నుకోవడానికి ప్రతిపాదించారు. సీఎం ప్రతిపాదనకు ఎంఐఎం, బీజేపీ నేతలు వెంటనే అంగీకరించారు. పార్టీలో చర్చించి గురువారం ఉదయం తమ నిర్ణయం ప్రకటిస్తామని పీసీసీ అధ్యక్షులు తెలియజేసినట్టు ప్రగతిభవన్ వర్గాలు తెలిపాయి.

కాగాతెలంగాణ రాష్ట్ర రెండో శాసనసభాపతి ఎవరనే ఉత్కంఠ కొనసాగుతున్నది. స్పీకర్ అభ్యర్థి ఎంపిక కోసం ఆయా కోణాల్లో విశ్లేషించిన సీఎం కేసీఆర్ బుధ వారం అభ్యర్థిని ఖరారు చేసే అవకాశాలున్నాయి.

వచ్చే నెలలో కంటివెలుగు ముగింపు?

- అప్పటిలోగా పరీక్షలు పూర్తి
- దశలవారీగా శిబిరాల నిలిపివేత
- ఫిబ్రవరిలోనే ఈఎన్‌టీ, దంత పరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సర్కారు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'కంటి వెలుగు' కార్యక్రమాన్ని ఫిబ్రవరిలో పూర్తిచేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అదే నెలలో చెవి, ముక్కు, గొంతు (ఈఎన్‌టీ), దంత పరీక్షలను ప్రభుత్వం ప్రారంభించనుండటంతో కంటివెలుగును ఆలోపే ముగించాలని యోచిస్తున్నారు. కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చిపెట్టింది. అదే తరహాలో ఈఎన్‌టీ, దంత పరీక్షలు నిర్వహించాలని, ప్రజల హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈనెల 16వ తేదీలోగా ఈఎన్‌టీ, దంత శిబిరాల ఏర్పాట్లపై క్షేత్రస్థాయి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. అనుకున్న లక్ష్యం మేరకు ఈనెల 26తో కంటివెలుగు కార్యక్రమం పూర్తికావల్సివుంది. కానీ అనేక చోట్ల వైద్య శిబిరాల్లో పేర్లు నమోదైన వారికి ఇంకా శస్త్రచికిత్సలు జరగాల్సివుంది. కండ్లద్దాల పంపిణీ ఆలస్యమతున్నది. ఈ నేపథ్యంలో దశలవారీగా పూర్తి అయిన కంటివెలుగు శిబిరాలను మూసివేయాలని అధికారులు భావిస్తున్నారు. గతేడాది ఆగస్టు 15న మెదక్ జిల్లాలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాటి నుంచి పథకం శిబిరాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటివరకు సుమారు ఆరు నెలల కాలంలో 75 శాతం మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 25 శాతం పరీక్షలు మరో 45 రోజుల్లో పూర్తవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. 7,436 గ్రామాల్లో శిబిరాలు నిర్వహించారు. 1.28 కోట్ల మందికి పరీక్షలు నిర్వహించగా.. మరో 50 లక్షల మందికి అవసరమవుతాయని వైద్య,ఆరోగ్యశాఖ భావిస్తున్నది. వారిలో 43.44 లక్షల మందికి వివిధ రకాల కంటి లోపాలు ఉన్నట్టు గుర్తించగా, 83.73 లక్షల మందికి ఎలాంటి సమస్యలు లేవు. రీడింగ్ గ్లాసెస్ 19.84 లక్షలు పంపిణీ చేశారు. ప్రత్యేక అద్దాలు 15.49 లక్షల మందికి రిఫర్ చేయగా 5.21 లక్షల మందికి పంపిణీ చేశారు. మిగిలిన 10 లక్షల ప్రత్యేక అద్దాలను దశలవారీగా పంపిణీ చేస్తామని అధికారులు పేర్కొంటున్నారు. కాగా, లబ్ధిదారుల్లో అనేక మందికి శస్త్రచికిత్సలు చేయాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత తొందరగా శస్త్రచికిత్సలు పూర్తి చేసి, కంటి వెలుగు కార్యక్రమాన్ని ముగించి.. ఫిబ్రవరి మొదటివారంలో ఈఎన్టీ శిబిరాలు ఏర్పాటు చేసేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. కంటివెలుగు మాదిరిగానే ప్రతీ గ్రామంలో ఈఎన్‌టీ, దంత శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. దాదాపు 2 కోట్ల మందికి ఈఎన్‌టీ, దంత పరీక్షలు అవసరమని ఆ శాఖ భావిస్తున్నది. అవసరమైన వినికిడి యంత్రాలను అందజేయనుంది. చెవి, ముక్కు, గొంతు, దంత వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేసి, అవసరమైన వైద్య పరీక్షలన్నీ ఉచితంగా అందించే విధంగా హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నది. ఈ మేరకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
డ్రైస్ట్ అసెట్స్ రికవరీ బ్రాంచ్-2
ఇంటి నం.1-8-563/1, ఆర్‌టిసి × రోడ్స్, సంధ్యా థియేటర్ ఎదురుగా, 1వ అంతస్తు, చిక్కడపల్లి, హైదరాబాద్-500020,
Ph: 040-23461610, Fax: 040-24539665 - E-mail: assetrecovery1@sbi.co.in

స్వాధీనతా ప్రకటన (లాంఛనప్రాయం)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) మరియు (2) క్రింద స్థిరాస్తి కొరకు

ఏదైతే, క్రింది సంతకందారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డ్రైస్ట్ అసెట్స్ రికవరీ బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్ 20945 గతంలో ఏతోఓంగిగా పిలువబడినది) యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర